నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 18 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 18, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



## కొత్తగా రెక్కలొచ్చెనా..

నగరంలోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో కేడెట్ల పాసింగ్ అవుట్ పరేడ్ ఆది వారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన ఆనందంలో ఆకాశమే హద్దుగా ఆనందాన్ని పంచుకుంటున్న ఎయిర్ ఫోర్స్ అకాడమీ కేడెట్లు.

4





## హెచ్ఎండీఏ కమిషనర్‌గా దాన కిశోర్

5

## జలమండలి ఎండీగా సుదర్శన్ రెడ్డి

## గ్రేటర్‌లో 14 మంది ఐపీఎస్‌ల బదిలీలు

2

## ఆస్తి పన్నుపై స్పెషల్ డ్రైవ్

- బకాయిదారులకు జీహెచ్ఎంసీ రెడ్ నోటీసులు
- మూడు నెలల్లో రూ. 900 కోట్లు రాబట్టడమే లక్ష్యం

8

## మధురం.. మధురం..
# శ్లోకారెడ్డి నాట్యం

ప్రముఖ నర్తకీమణి నాట్యగురువు దీపికారెడ్డి కుమార్తె, శిష్యురాలు శ్లోకారెడ్డి ప్రదర్శించిన నాట్యాంశాలు కళాప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీపాంజలి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో శ్లోకారెడ్డి కూచిపూడి నాట్యారాధన ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు.



4

క్రికెట్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆట విడుపు కోసమైనా బాల్, బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడాలంటే నగరంలో చోటు దొరకదు. అందుకే నగర శివారులో ఉన్న ఖాళీ స్థలాల్లో భూ యజమానులు క్రికెట్ మైదానాలను తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా జీవో 111 పరిధిలో ఉన్న ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతి లేకపోవడంతో క్రికెట్ మైదానాలకు ఎక్కువగా ప్రియారిటీ ఇస్తున్నారు. వీటి నిర్మాణంతో భూములకు రక్షణతో పాటు ఆటవిడుపు కేంద్రాలుగానూ, ఆదాయ మార్గాలుగానూ మారుతున్నాయి. ఒక మైదానంలో ఒక మ్యాచ్‌కు రూ.6 వేల - 7వేల వరకు వసూలు చేస్తుండగా, ఫ్లడ్ లైట్స్ ఉన్న మైదానాలకు రూ. 10-13వేల దాకా వసూలు చేస్తున్నారు. దీంతో ఒక్కో క్రికెట్ గ్రౌండ్‌కు నెలకు రూ. 1.50లక్షల నుంచి రూ. 2లక్షల దాకా వస్తోంది. ఇందులో నిర్వహణ ఖర్చులు పోనూ సగం దాకా మిగులుతోందని క్రికెట్ మ్యాచ్‌ల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఐటీ కారిడార్‌కు, ఓఆర్ఆర్‌కు సమీపంలో ఉండడంతో క్రికెట్ ప్రేమికులంతా శివారు ప్రాంతాల్లోకి పరుగులు పెడుతున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ నుంచి చేవెళ్ల వెళ్లే మార్గానికి అటు ఇటూ ఉన్న ప్రాంతంలోనే 50-70 క్రికెట్ గ్రౌండ్‌లు ఉండగా, మొత్తం నగరంలో ఔటర్ రింగు రోడ్డు చుట్టూ దాదాపు 150 దాకా మైదానాలు ఉన్నాయి.

– సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)

4

- శివారు ప్రాంతాల్లో సరికొత్త కల్చర్
- ఔటర్ చుట్టూ పెరుగుతున్న ఆట మైదానాలు
- ఖాళీ భూముల్లో ఆదాయానికి మార్గాలు
- జీవో 111 పరిధిలోని ప్రాంతాల్లోనే అధికం
- అటు భూముల రక్షణ.. ఇటు ఆటవిడుపు కేంద్రాలు

# క్రేజీ.. క్రేజీ.. క్రికెట్ గ్రౌండ్స్





2

## రెండు నెలల్లోనే డ్రగ్స్ ఫ్రీ సిటీ

- చట్టాన్ని గౌరవించే వారికే ఫ్రెండ్లీ పోలీసింగ్
- ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై దృష్టి
- సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

## స్నిఫర్ డాగ్‌తో పబ్‌లలో తనిఖీలు

బంజారాహిల్స్, డిసెంబర్ 17: జూబ్లీహిల్స్‌లోని పబ్‌లలో ఆదివారం రాత్రి పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 18 పబ్‌లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్‌పై దృష్టి పెట్టిన పోలీసులు మొదటిసారి స్నిఫర్ డాగ్‌తో పబ్బుల్లో తనిఖీలు చేపట్టారు. పబ్‌లలోకి మైనర్లను అనుమతిస్తున్నారా? అన్న అంశాలను పరిశీలించారు.

జూబ్లీహిల్స్‌లోని పబ్‌లలో స్నిపర్ డాగ్‌తో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

